క్లుప్తంగా

ఆసుపత్రిలో పింఛన్ అందజేత



ఏసుదాసుకు పింఛన్ సొమ్ము అందించిన శ్రీను

నరసాపురం: పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాలపర్తి ఏసుదాసు అనే వృద్ధుడికి వలంటీర్ గూడూరి శ్రీను శనివారం పింఛన్ అందజేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరసాపురం మండలం రుస్తుంబాధ పంచాయతీకి చెందిన పాలపర్తి ఏసుదాసుకు వలంటీర్ శ్రీను ఆసుపత్రికి వెళ్లి పింఛన్ సొమ్ము అందజేశాడు. వలంటీర్ శ్రీనుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఏసుదాసు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

పెనుగొండ: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని పెనుగొండ ఎస్వీకేపీ, పితాని వెంకన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్ కొల్లి వెంకట రామసూర్యనారాయణ తెలిపారు. తెలుగు, సంస్కృతం పరీక్ష నిర్వహించామని, జనరల్ కోర్సుల్లో 300 మందికి 19 మంది, ఒకేషనల్ జనరల్ ఫౌండేషన్‌లో 232 మందికి ఆరుగురు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

నేడు ప్రారంభోత్సవాలు

పెనుగొండ: పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆదివారం ప్రారంభించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు నల్లిమిల్లి వేణు ప్రతాప రెడ్డి (బాబి) తెలిపారు. దొంగరావిపాలెంలో మత్స్యకారుల కమ్యూనిటీ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని, సిద్ధాంతం ఘటాలదిబ్బలో గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, ఆరోగ్య కేంద్రం, నక్కావారి పాలెంలో సచివాలయం, చినమల్లంలో గ్రామ సచివాలయం, సోమరాజు చెరువులో పంచాయతీ భవనం, పెనుగొండలో ఆర్‌బీకే, హెల్త్ సెంటర్, పోడూరు మండలం కవిటంలో కవిటం సచివాలయం-1, -2, ఆర్‌బీకేలను ప్రారంభిస్తామన్నారు. వీటిని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డిలతో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రారంభిస్తారని వివరించారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులంతా హాజరుకావాలని బాబి కోరారు.

జగన్‌తోనే మరింత అభివృద్ధి

పెనుగొండ: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమాన్ని వలంటీర్లు పేదలకు అందించి అండగా నిలిచారని ఆచంట నియోజకవర్గ వలంటీరు కన్వీనరు, ఎంపీటీసీ కర్రి అనురాధ జోగిరెడ్డి అన్నారు. శనివారం ఆచంట మండలం వల్లూరు, భీమలాపురం, కరుగోరుమిల్లి, పెనుమంచిలిల్లో వలంటీర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెనుమంచిలి సర్పంచ్ గణేషుల శేషవేణి సుబ్బారావు, ఏఎంసీ డైరక్టరు, భీమలాపురం ఇన్‌చార్జి మొల్లేటి రామకృష్ణ, కరుగోరుమిల్లి ఇన్‌చార్జి ముత్యాల నాగేశ్వరరావు, దేవస్థానం చైర్మన్ ముత్యాల కొల్లం నాయుడు, కొవ్వల సురేష్ పాల్గొన్నారు.

నేడు పల్స్ పోలియో

నరసాపురం: పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం పల్స్ పోలియో కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ఏర్పాటుచేసిన మొత్తం 40 పల్స్ పోలియో కేంద్రాల్లో ఆదివారం ఉదయం 7 నుంచి సాయంత్రం వరకు పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు.

3 వార్డులు.. అభివృద్ధి రూ.20.21 కోట్లు

- వైఎస్సార్ సీపీ హయాంలో మారిన రూపురేఖలు
- 4, 5, 6 వార్డుల ప్రజల హర్షాతిరేకాలు



పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు 2వ సచివాలయం పరిధిలోని అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నాలుగున్నరేళ్ల కాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.20.21 కోట్లు వెచ్చించింది. 6,218 మందికి లబ్ధి చేకూరింది. రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించారు. పాఠశాలలను అభివృద్ధి చేశారు. డీబీటీ ద్వారా రూ.13.56 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.6.63 కోట్ల లబ్ధి చేకూరింది. సచివాలయం-2 పరిధిలో 4,5,6 వార్డులు ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని గత పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టాక అల్లు వెంకటేశ్వరరావు మునిసిపల్ ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేశారు. నాడు నేడు నిధులు రూ.12 లక్షలు వెచ్చించి షెడ్లు నిర్మించారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.40లక్షలు, సాధారణ నిధులు రూ.90.06లక్షలు వెచ్చించి ఈ వార్డుల్లో సుమారు రెండు కిలో మీటర్ల మేర రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టారు.

ఎమ్మెల్యే కమీషన్ కక్కుర్తితో..

పాలకొల్లు పట్టణంలో సుమారు 14 వార్డుల్లోని మురుగునీరు పారే దమ్మయ్యపతి మురుగుకోడు సచివాలయం-2 పరిధిలోనే ఉంది. సుమారు రెండు కిలో మీటర్లు పొడవున్న దమ్మయ్యపతి కోడు రివిట్‌మెంట్ వాల్ నిర్మాణానికి 2009 నుంచి అంచనాలు పెంచుకుంటూ 2019కి రూ.7.69 కోట్లు వెచ్చించారు. సుమారు 800 మీటర్లు పనులు పూర్తవగా, మిగిలిన పనులు నిలిచిపోయాయి. 20 శాతం కమీషన్లు ఇస్తేనే బిల్లులు మంజూరవుతాయని నాటి ఎమ్మెల్యే హెచ్చరించడంతో కాంట్రాక్టర్ పనులు వదిలేశారని చెబుతున్నారు. ఈ వివాదం అప్పట్లో పెద్ద రాద్ధాంతమైన విషయం తెలిసిందే.



జెట్టి ట్యాంక్ రోడ్డు (నేడు)



జెట్టి ట్యాంక్ రోడ్డు దుస్థితి (నాడు)



అధ్వానంగా భవానీ స్క్రీన్ ప్రెస్ రోడ్డు, డ్రెయిన్ (నాడు)



భవానీ స్క్రీన్ ప్రెస్ సీసీ రోడ్డు (నేడు)



అల్లు వెంకటేశ్వరరావు మునిసిపల్ పాఠశాల దుస్థితి (నాడు)



అల్లు వెంకటేశ్వరరావు మునిసిపల్ పాఠశాల (నేడు)



ఎస్ఎస్ ట్యాంకు రోడ్డు దుస్థితి (నాడు)



ఎస్ఎస్ ట్యాంకు రోడ్డు (నేడు)



రాఘవ నగర్ రోడ్డు దుస్థితి (నాడు)



రాఘవ నగర్ సీసీ రోడ్డు (నేడు)



అసంపూర్తిగా నిలిచిన మురుగుకోడు పనులు

ఇంటికే పథకాల లబ్ధి



జగనన్న ప్రభుత్వంలో వైఎస్సార్ చేయూత, రుణమాఫీ, పింఛన్ సొమ్ము ఇంటికే తీసుకొచ్చి ఇస్తున్నారు. మా బిడ్డ జగన్‌బాబు దయ వల్ల పథకాల కోసం ఇల్లు విడిచి వెళ్లే పరిస్థితి లేదు. ఏదైనా అవసరం ఉంటే వలంటీర్‌కు చెబితే వెంటనే పని పూర్తవుతుంది. మధ్య తరగతి కుటుంబానికి ఇంతకన్నా ఏం కావాలి. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– నందివాడ సత్యవతి, గృహిణి, పాలకొల్లు

జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



రంగమన్నారుపేటలో వర్షం వచ్చిందంటే రోడ్లపై మోకాలు లోతు నీరు నిలిచిపోయేది. రోడ్డుపై మోటర్ సైకిల్ ఇంజిన్ మునిగిపోయేటంత నీరు నిల్వ ఉండేది. నీరు లాగేంతవరకూ వ్యాపారాలు చేసే పరిస్థితి ఉండేది కాదు. మోటార్ సైకిల్ మరమ్మతుకు అధిక మొత్తంలో వెచ్చించాల్సి వచ్చేంది. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమంతోపాటు అభివృద్ధీ బాగుంది.

– రఘుమండ కిషోర్‌కుమార్, వ్యాపారి, పాలకొల్లు

అందుబాటులోకి మహాప్రస్థానం



నరసాపురం : మహాప్రస్థానం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

- చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: గోదావరి తీరాన ఉన్న హిందూ శ్మశాన వాటికను మహాప్రస్థానం పేరుతో ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. స్థానిక 14వ వార్డులో రూ.2.91 కోట్లతో అభివృద్ధి చేసిన మహాప్రస్థానంలోని విశ్రాంతి భవనం, హస్తికలు భద్రపరచుగది, వాచ్‌మెన్ గది, బయోగ్యాస్ బర్మల్ యూనిట్‌లను ప్రసాదరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో శ్మశానవాటికలో కనీస సౌకర్యాల్లేక ఇబ్బందులు పడేవారని, ఇక ఆ పరిస్థితి ఉండదని అన్నారు. మహాప్రస్థానం మరింత అభివృద్ధికి కమిటిని నియమించామని అన్నారు. కస్తూరి శ్రీనివాస్, కనగళ్ల సుబ్బారావు, అద్దంకి ఏసు, రుంకాని హరికృష్ణ, వైకేఎస్‌లతో కూడిన ట్రస్ట్ కార్యకలాపాలు పర్యవేక్షిస్తుందని చెప్పారు. బరియల్ గ్రౌండ్‌లో శివుడి విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, కౌన్సిలర్లు బర్రి జయరాజు, వైకేఎస్, కె.కృష్ణవేణి, కస్తూరి ఇందిరాదేవి, వంగా శ్రీకాంత్‌కన్నా, సోమరాజు భరత్, కె.సత్యవాణి, మల్లాడి బుజ్జి, మోకా రాజు పాల్గొన్నారు.



మొగల్తూరు : ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

మొగల్తూరు: నియోజకవర్గంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా కృషిచేస్తున్నామని చీఫ్‌విప్ ప్రసాదరాజు అన్నారు. శనివారం మండలంలోని కొత్తోట గ్రామంలో రూ.44 లక్షలతో నిర్మించిన ఓహెచ్ఆర్, రూ.30.90 లక్షలతో చేపట్టే పైప్‌లైన్ పనులు, కాళీపట్నం తూర్పులో రూ.16.50 లక్షలతో చేపట్టే పైప్ లైన్ పనులు, కాళీపట్నం పడమరలో రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాన్ని, అదే గ్రామంలో రూ.13.80 లక్షలతో చేపట్టే పైప్ లైన్ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోమటితిప్పలో రూ.9 కోట్లుతో, కాళీపట్నం పడమరలో రూ.12 కోట్లుతో చేపట్టిన రోడ్డు పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కాళీపట్నం పడమరలో కాలువపై రూ.2 కోట్లతో శిథిల వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మించామని చెప్పారు. సర్పంచ్‌లు పులపర్తి సూర్యనారాయణ, పడవల సత్యనారాయణ, కవురు సావిత్రి ఆదినారాయణ, వైస్ ఎంపీపీ కవురు సీతామహలక్ష్మి, కైలా సుబ్బారావు, జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ, బొక్కా రాధాకృష్ణ, ఎంపీటీసీ లింగం ఏసుబాబు, నాయకులు లోకం నాని, అందే భుజంగరావు, రేవు నారాయణమూర్తి, పడవల గంగరాజు, గుబ్బల ఏడుకొండలు, పైడి రత్నంరాజు, కొల్లాబత్తుల రవికుమార్, అల్లూరి రంగరాజు, తన్నీడి గిరి, కుక్కల భాస్కరరావు పాల్గొన్నారు.

పేదలను దోచుకున్న జన్మభూమి కమిటీలు

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: చంద్రబాబు పాలనలో పేదలను సంక్షేమ పథకాల కోసం జన్మభూమి కమిటీల చేతులు తడపాల్సి వచ్చేదని, పేదలను జన్మభూమి కమిటీలు నిలువునా దోచేశాయని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం ఆచంట రామేశ్వరస్వామి సత్రంలో జగనన్న కాలనీల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ దస్తావేజులు అందజేశారు. నాడే పేదలకు సర్వహక్కులు కల్పించేవిధంగా ఇళ్ల స్థలాల పంపిణీ చేయాలని సీఎం జగన్ తలిస్తే.. టీడీపీ వర్గాలు కోర్టులను ఆశ్రయించి పేదలకు అన్యాయం చేశారని గుర్తుచేశారు. టీడీపీ ప్రభుత్వం ఆర్భాటాలకే పరిమితమైందని ఆరోపించారు. రిజిస్ట్రేషన్ దస్తావేజుల వల్ల బ్యాంకుల నుంచి రుణాలు అందుకొనే అవకాశం ఉందని, తద్వారా సొంతింటి కలను పూర్తిస్థాయిలో నెరవేర్చుకోవచ్చునని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌కు అండగా నిలిచి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సర్పంచ్‌లు కోట సరోజనీ వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి చంటి, జక్కంశెట్టి శ్రీరాములు, బోడపాటి బుల్లియ్య, దిరిశాల విజయలక్ష్మి, గణేశుల శేషవేణి, పార్టీ ఇన్‌చార్జిలు ముత్యాల నాగేశ్వరరావు, మొల్లేటి రామకృష్ణ పాల్గొన్నారు.

సీఎం జగన్ లక్ష్యాన్ని నెరవేర్చాలి

పెనుగొండ: రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనరు, పెనుమంట్ర ఎంపీపీ కేవీఎస్ నారాయణ రెడ్డి (వాసు) ఆధ్వర్యంలో తూర్పుపాలెంలో శనివారం బూత్ కన్వీనర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి మంచి చేయడంతో సీఎం జగన్ 175 నియోజకవర్గాల లక్ష్యాన్ని నిర్దేశించుకొన్నారని తెలిపారు. పార్టీలకతీతంగా సంక్షేమపథకాలు అందిస్తున్నట్టు చెప్పా రు. ప్రజలకు చేసిన మంచిని వివరించి లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపు నిచ్చారు. నాలుగు మండలాల బూత్ కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆలోచన విధానం ఆదర్శప్రాయం

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం ఆచంట చినపేటలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో ఆయన పాల్గొన్నారు. అనంతరం శ్మశాన వాటికకు సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, చర్చి నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



పెనుగొండ : ఆచంటలో దస్తావేజులు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పోడూరు : ఇళ్ల డాక్యుమెంట్లు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పారదర్శక పాలన జగన్‌కే సాధ్యం

పోడూరు: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలో ఆచంట నియోజకవర్గం పరిధిలోని 8 గ్రామాల లబ్ధిదారకు ఆయన ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందజేశారు. ఎన్నికల హామీలను నెర వేరుస్తున్న ఘనత సీఎం జగన్ దేనని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, వైస్‌ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, ఎంపీడీఓ డి.సుహాసిని, తహసీల్దార్ మురళీకృష్ణ, ఏపీసీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చేకూరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాలువ నీరు కలుషితంపై ఆగ్రహం

పాలకొల్లు అర్బన్: మునిసిపల్ డ్రెయినేజీ పైపుల కారణంగా దిగమర్రు పంట కాలువ నీరు కలుషితమవుతోందని దిగమర్రు, కొత్తపేట సర్పంచ్‌లు రాపాక నగేష్‌కరుణాకర్, కవురు భారతి, ఎంపీటీసీ పెదపాటి వెంకటరత్నం ఆగ్ర హం వ్యక్తం చేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జీఎంసీ బాలయోగి సమావేశ మందిరంలో శనివారం వైస్‌ఎంపీపీ పడవల సునీల్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. కాలువ నీరు కలుషితంపై ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ రూ.7.50 కోట్లతో ట్యాక్సీస్టాండ్ నుంచి ప్రభుత్వాసుపత్రి వరకు క్లోజడ్ సీసీ డ్రెయిన్ ప్రతిపాదనలు చేశామని, నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో రెగ్యులర్ గైనకాలజిస్టుని నియమించాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కోరారు. గ్రామ పంచాయతీ వీధిదీపాల నిర్వహణపై తీర్మానం చేసి డీపీఓకు పంపించాలని సర్పంచ్‌లు కరుణాకర్, గుమ్మాపు పెద్దిరాజు అడిగిన ప్రశ్నలకు ఈవోపీఆర్‌డీ కేఎం వైభవతి బదులిచ్చారు. ఎలక్ట్రికల్ ఏఈ సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, మండల కోఆప్షన్ సభ్యుడు తండా ఇస్సాక్ రాజు, ఆగర్రు పంచాయతీ కార్యదర్శి ఎం ఆనందబాబు, ఎంపీటీసీలు చింతపల్లి సాయిబాబా, యాండ్ర శైలజాకుమారి, సర్పంచ్‌లు దిడ్ల మణివజ్రం, మండెల నాని, పంచదార నారాయణ స్వామినాయుడు, వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఎం అనుపమ, ఏఓ గోవిందరాజులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి కార్యకర్తలే బలం

నియోజకవర్గ ఇన్‌చార్జి గోపి

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీకి కార్యకర్తలే బలమని, ప్రతి కార్యకర్తా కష్టించి పనిచేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు కార్యాలయంలో శనివారం నిర్వహించిన మేము సిద్ధం.. మా బూత్ సిద్ధంపై బూత్ కన్వీనర్లు, వార్డు ఇన్‌చార్జీలు, కోర్ కమిటీ సభ్యుల సమీక్షా సమావేశంలో గోపి మాట్లాడారు. పాలకొల్లు అసెంబ్లీ సీటును గెలిపించి సీఎం జగన్‌కి బహుమతిగా ఇవ్వడానికి ప్రతి కార్యకర్తా సిద్ధంగా ఉండాలని కోరారు. జగనన్నను మళ్లీ సీఎం చేయడానికి సమష్టిగా పనిచేయాలని సూచించారు.

డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు మండలం వెంకటాపురంలో గడగగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.10 లక్షలతో చేపట్టే సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంకటాపురం మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న తన స్థలం సుమారు 6 సెంట్లు, రూ.40 లక్షల నగదు తన తాత పెన్మెత్స రామరాజు జ్ఞాపకార్థం కుమారుడు విజయ బలరామరాజు పేరున సచివాలయ భవనం, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి అందిస్తానని గ్రామ పెద్ద పెన్మెత్స వివేక్‌వర్మ ప్రకటించారు. ఈ స్థలాన్ని పరిశీలించిన గోపి అనుమతులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. తొలుత చింతపర్రులో 16 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. అగ్ని ప్రమాద బాధితులు బోనగిరి ఏడుకొండలు, వెంకటేష్‌లకు గుడాల గోపి, వైఎస్సార్ సీపీ నాయకుల విరాళం రూ.50 వేలు సాయం అందజేశారు. ప్రభుత్వం నుంచి సాయం అందించేందుకు తనవంతు కృషి చేస్తానని గోపీ హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో వైస్‌ఎంపీపీలు పడవల సునీల్ బాబు, యన్నాబత్తుల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు పెన్మెత్స ఏసురాజు, తండా ఇస్సాక్, బొడ్డేటి సూర్యనారాయణ, కుంచిలపల్లి విన్సెన్‌బాబు, ఏనుగుపల్లి చంద్రశేఖర్, మడికి విక్రమ్, అంగర రమేష్, చల్లా సాంబయ్య, శిర్రా రవి, మండెల నాని, కందుల వెంకటేశ్వరరావు, విశ్వనాథం పేరయ్య, కర్రి జోగయ్య, నున్నబోయిన వెంకటేశ్వరరావు, పరసా సూరిబాబు పాల్గొన్నారు.



బూత్ కన్వీనర్లు, వార్డు ఇన్‌చార్జిలు, కోర్ కమిటీ సభ్యులతో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గోపి

వారంతా టీడీపీ కోవర్టులు

తాజా లేఖలో మాజీ ఎంపీ హరిరామజోగయ్య

పాలకొల్లు సెంట్రల్ : తనపై విమర్శలు చేస్తున్నవారంతా జనసేన గొడుగులో ఉన్న టీడీపీ కోవర్టులేనని మాజీ ఎంపీ చేగొండి హరిరామజోగయ్య అన్నారు. ఆయన తాజాగా పవన్‌కు రాసిన లేఖను శనివారం స్థానికంగా విలేకరులకు విడుదల చేశారు. రాబోయే ఎన్నికల్లో పవన్ భీమవరం, పిఠాపురంలలో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి సిద్ధపడుతున్నట్టు తెలుస్తోందన్నారు. టీడీపీతో పొత్తు, ఆ పార్టీ నేతల నుంచి వ్యతిరేకత లేకపోవడం భీమవరంలో సానుకూలాంశాలని తెలిపారు. గత ఎన్నికలతో పోలిస్తే 46 వేల ఓట్లు ఎక్కువగా వచ్చే అవకాశముందని వివరించారు. వ్యతిరేక అంశాలను పరిశీలిస్తే.. వైఎస్సార్ సీపీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ బలవంతుడు కావడం, టీడీపీకి అండగా ఉన్న బీసీ ఓటర్లు రెండుగా చీలి వైఎస్సార్‌సీపీకి అండగా ఉండటం, ఎస్సీ ఓటర్లలో 98 శాతం మంది వైఎస్సార్‌సీపీకి మొగ్గు చూపడం, బీజేపీని కలుపుకోనుండటంతో మైనార్టీ ఓట్లు, క్రిస్టియన్ ఓట్లు దూరమవ్వడం, సంక్షేమం పేరుతో వైఎస్సార్‌సీపీ మరింతగా బలపడటం, గత టీడీపీ పాలనలో ఉన్న అవినీతి పార్టనర్‌గా ఉన్న జనసేనకు అంటుకోవడం, పవన్ పవర్ చేపట్టలేకపోతున్నాడని జనసైనికుల్లో ఉన్న నిరాశ, కాపులకు వ్యతిరేకి అయిన చంద్రబాబుకు అధికారం అందించడానికి పవన్ కారణమాతుండటం ప్రధానంగా కనబడుతున్నాయని తెలిపారు.

పిఠాపురంపై ఇలా...

పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితిని పరిశీలిస్తే.. కాపుల శాతం అధికంగా ఉండటం, పవన్ కళ్యాణ్ అభిమానులు ఎక్కువగా ఉండటం, టీడీపీ పోటీలో లేకపోవడం, వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని వంగా గీత ఆర్థికంగా బలవంతురాలు కాకపోవడం అనుకూల అంశాలని జోగయ్య తన లేఖలో పేర్కొన్నారు. వ్యతిరేక అంశాలను పరిశీలిస్తే.. కాపుల్లో గ్రూపులు ఎక్కువగా ఉండటం, వంగా గీత కాపు సామాజికవర్గానికి చెందిన నాయకురాలు కావడం, ఎంపీగా ఆమెకు మంచి పేరు ఉండటం, ముద్రగడ పద్మనాభం కూడా పిఠాపురంలో పోటీ చేసే అవకాశం ఉండటం, టీడీపీ ఇన్‌చార్జి వర్మ పవన్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించడం, 95 శాతం ఎస్సీ ఓటర్లు వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకడం, బీజేపీతో జతకట్టడం వల్ల ముస్లిం, క్రిస్టియన్ ఓటర్లు వ్యతిరేకతగా ఉండటం నష్టం కలిగించే అంశాలుగా కనిపిస్తున్నాయని వివరించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రాధికారంలో భాగస్వామి అయ్యేవరకూ తన పోరాటం ఆగదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.